ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 14 .11.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ముందంజలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికి ప్రజలు ఓటేశారని హైదారాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

2. రాష్ట్రంలో హ్యామ్ రహదారులకు సవరణ చేసి కొత్త ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

3. ప్రమాదాలు తగ్గించి రహదారి భద్రతను పెంచడమే లక్ష్యంగా రెండు రోజులుగా చేపట్టిన తనిఖీల్లో వెయ్యికి పైగా వాహనాలపై కేసులు పెట్టినట్లు రవాణ శాఖ తెలియజేసింది.

4. దేశ ప్రధమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు.

**జూబ్లీ హిల్స్:**

హైదరాబాద్, జూబ్లీహిల్స్ శాసనసభ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపులో అధికార కాంగ్రెసు అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప BRS అభ్యర్థి మాగంటి సునీత పై దాదాపు 19 వేలకు పైగా ఆధిక్యతతో ఉన్నారు. ఏడవ రౌండ్ ముగిసే సరికి నవీన్ యాదవ్ కు 60 వేల పైగా ఓట్లు రాగా , సునీతకు 50 వేల కు పైగా ఓట్లు లభించాయి. మూడో స్థానంలో BJP అభ్యర్థి దీపక్ రెడ్డి కి 11 వేల కు పైగా ఓట్లు లభించాయి. నాలుగో స్థానంలో నో టాకు 669 ఓట్లు పోలయ్యాయి. తుది ఫలితాలు ఈ మధ్యాహ్నానికి వెలువడతాయి. కౌంటింగ్ ఉదయం 8 గంటలకు గట్టి భద్రత మధ్య ప్రారంభమైంది. ఇలా ఉండగా కాంగ్రెసు పార్టీ కార్యలయం గాంధీ భవన్ వద్ద కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారు.

----MSL

**పొన్నం ప్రభాకర్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి ని కాంక్షించి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తున్నారని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. కంటోన్మెంట్ మాదిరి గానే ఇక్కడ కూడా ప్రజలు అభివృద్ధినే ఆలోచించారన్నారు. సానుభూతి రాజకీయాలు పనిచేయవని ప్రజలు మరోసారి నిరూపించారని మంత్రి అన్నారు. సన్నబియ్యం , రేషన్ కార్డులు , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , మహిళలకు వడ్డీలేని రుణాలు , ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం , ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగ నియామకాలు వంటి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చాయని తెలిపారు.

పీఎన్

**COUNTING**

బిహార్ లో 243 శాసన సభ స్థానాల్లో గట్టి భద్రతా ఏర్పాట్ల మధ్య ఓట్ల లెక్కింపు

కొనసాగుతున్నది. ఇప్పటివరకు సమాచారాన్ని బట్టి ఆ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి 190 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మహాఘట్బంధన్ అన్ని ప్రాంతాల్లో వెనుకబడి ది. 243 స్థానాలకు గాను బీజేపీ 89, జేడీయు 79, ఎల్జేపీ ఆర్వీ 21, ఆర్జేడీ 32, కాంగ్రెస్ 4, ఇతరులు 18 చోట్ల ఆధిక్యంలో ఉన్నారు.

**NSD**

హ్యామ్

రాష్ట్రంలో రోడ్లు-భవనాలశాఖ ఆధ్వర్యంలో నిర్మించనున్న హ్యామ్ రహదారులను సవరణ చేసి కొత్త ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అదనంగా 30 రోడ్లను ప్రాధాన్య దృష్ట్యా పటిష్టం చేయడం లేదా విస్తరణ చేయాలని నిర్ణయించింది. గతంలో అనుమతులు ఇచ్చిన ఏడు రహదారులను హ్యామ్ నుంచి తొలగించింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సవరణ చేసిన హ్యామ్ రోడ్లకు అనుమతులు ఇస్తూ నిన్న ఉత్తర్వులు జారీ చేశారు.

డెస్క్

రవాణా శాఖ

ప్రమాదాలు తగ్గించడం , రహదారి భద్రత పెంచడం లక్ష్యంగా రవాణాశాఖ కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజుల్లో ఒక వెయ్యి 50 వాహనాలపై కేసులు నమోదు చేసి , 750 వాహనాలను సీజ్ చేసినట్టు రవాణాశాఖ తెలిపింది. హైదరాబాద్ - బెంగళూరు ప్రైవేటు బస్సు కర్నూలు జిల్లాలో దగ్ధమవడం , చేవెళ్లలో ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొట్టిన ఘటనల నేపథ్యంలో అంతర్రాష్ట్ర ప్రైవేటు వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించింది. అక్రమ రవాణా , ఓవర్‌లోడింగ్, ఫిట్‌నెస్ గడువు ముగిసినా తిరిగే వాహనాలను , అనుమతి లేకుండా సీట్లు మార్చిన బస్సులను స్వాధీనం చేసుకోవాలని రవాణాశాఖ నిర్ణయించింది.

డెస్క్

**రెడ్ కో**

తెలంగాణ రాష్ట్ర పునరుత్పత్తి శక్తి అభివృద్ధి సంస్థ ( TG REDCO) ఛైర్మన్ ఎ. శరత్ ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ల స్థాపన, సౌర శక్తి వినియోగంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పీఎం కుసుమ్ పథకం కింద అమలవుతున్న సౌర విద్యుత్ ప్రాజెక్టుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. ఇందిరా సౌర గిరి జలవికాసం పథకం కింద బోర్లు వేయడానికి తగిన ప్రదేశాలను శాస్త్రీయ పద్ధతిలో గుర్తించాలని ఆదేశించారు.

పిటిసి, భద్రాద్రి

బస్ టెర్మినల్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఫ్యూచర్‌సిటీలో బస్ టెర్మినల్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారుల్ని ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా ఇప్పుడు ఆర్టీసీ  150 బస్సులు నడిపిస్తుండగా, ఒప్పందం మేరకు మరో  450 బస్సులను తీసుకోవాలని స్పష్టం చేశారు. సచివాలయంలో నిన్న ఆర్టీసీపై సమీక్షించిన మంత్రి..  డిసెంబరు చివరిలోపు 84 ట్రాఫిక్ సూపర్ వైజర్ ట్రైనీ, 114 సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కానుందని వెల్లడించారు.

డెస్క్

**రేవంత్**

బాలలను జాతి సంపదగా భావించి , వారి మెరుగైన భవిష్యత్తుకు కృషి చేయాలన్న జవహర్ లాల్ నెహ్రూ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ తొలి ప్రధానమంత్రి నెహ్రూ జయంతి , బాలల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి బాలబాలికలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. చదువుతోనే బడుగు,

బలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యమని , విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని రేవంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

డెస్క్

**నెహ్రూ**

దేశ అభివృద్ధికి బాటలు వేసిన మార్గదర్శి జవహర్ లాల్ నెహ్రూ అని , దేశం లౌకిక విధానంలో అన్నదమ్ముల్లా కలిసి జీవించేలా నెహ్రూ కృషి చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136 వ జయంతి పురస్కరించుకొని ఖమ్మం నయా బజార్ కాలేజ్ సెంటర్ లో నెహ్రూ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పిటిసి, ఖమ్మం

**నెహ్రూ**

జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని , రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు మండలాల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పాఠశాలల్లో పలువురు విద్యార్థులు నెహ్రూ, మరికొందరు మహోన్నత వ్యక్తుల వేషధారణలతో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు

పిటిసి, సిరిసిల్ల

బాలలు

బాలల హక్కులను సమిష్టిగా కాపాడుదామని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తో కలిసి హాజరైన కలెక్టర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

పిటిసి, ఆసిఫాబాద్

మధుమేహం

ఈరోజు ప్రపంచ మధుమేహ దినోత్సవం జరుపుకుంటున్నారు. ఇన్సులిన్‌ను కనుగొన్న సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టినరోజున దీనిని జరుపుకుంటారు. ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మధుమేహం గురించి అవగాహన పెంచడానికి, దాని నివారణ, రోగ నిర్ధారణ, నిర్వహణ గురించి అవగాహన కల్పించడానికి చైతన్యం కలిగించేందుకు జరుపుతారు.

డెస్క్

సిరిసిల్ల

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా  రాజన్న సిరిసిల్ల జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ , లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సిరిసిల్ల ,  వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులతో పాటు మండల కేంద్రాల్లో ర్యాలీలు, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్బంగా వేములవాడ ఏరియా ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ దీప్తి మాట్లాడుతూ.....

బైట్ - దీప్తి,

పిటిసి, సిరిసిల్ల

**డయాబెటిస్**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రపంచ మధుమేహ వ్యాధి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి రాజేందర్ అన్నారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

బైట్ - రాజేందర్

పిటిసి, నిర్మల్

**మధుమేహం**

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ మాజీ గవర్నర్

రాధాకృష్ణ మాట్లాడుతూ... సరియైన జీవన శైలి పాటిస్తే మధుమేహం సహా అనేక రోగాలను నివారించవచ్చని అన్నారు.

పిటిసి, నాగర్ కర్నూల్

వాతావరణం

రాష్ట్రంలో పగటి , రాత్రి పూట ఉష్ణోగ్రతలు తగ్గినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రానున్న మూడు రోజుల పాటు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదవతాయని వెల్లడించింది.

పీఎన్

మేలు

రైతులు సాగు చేసే పంటల్లో నాణ్యమైన దిగుబడులు మేలైన వంగడాలతోనే సాధ్యమని మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ అన్నారు. నెన్నల మండలం , బొప్పారం గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... రైతులు వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సాగు చేయాలని సూచించారు,

పిటిసి, మంచిర్యాల